# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

## యేసు మరియు లాజరు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించు
టకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

మరియ మార్తల సహోదరుడైన
లాజరుకు జబ్బు చేసింది.
ఆ రోగము తీవ్రము
కాగా లాజరు
మరణించడానికి
సిద్ధముగా ఉన్నాడు.



యేసువచ్చి తమ సహోదరుని
బాగుచేయాలని వారు
యేసును పిలిచారు.
బేతనియలోఉన్నఈ
కుటుంబమును యేసు
ఎంతో ప్రేమించాడు.




లాజరు గురించి వినినపుడు యేసు తన శిష్యులతో-
"యీ వ్యాధి మరణము కొరకు వచ్చినది కాదు" అని
చెప్పాడు. తాను బేతనియకు చాలాదూరములో
ఉన్నప్పటికి తాను లాజరుకు ఏమిచేయబోతున్నాడో
యేసుకు
తెలుసు.

తానున్నచోటులోనే యేసు రెండు దినములు గడిపాడు. అప్పుడు ఆయన తన శిష్యులతో చెప్పిన ఒక విషయం శిష్యులను విస్మయమునకు గురిచేసింది.



ఆయన వారితో- "లాజరు చనిపోయెను, మీరు నమ్మునట్లు నేనక్కడ ఉండలేదని మీ నిమిత్తము సంతోషించుచున్నాను" అని చెప్పాడు.



ఈ మాటల అర్థమేమిటి? యేసు ఏం చేయబోతున్నాడు?




యేసు
బేతనియకు వచ్చి
అదివరకే లాజరు
నాలుగు దినములు
సమాధిలో
ఉండెనని
తెలిసికొన్నాడు.


లాజరు
దేహమును ప్రేత
వస్త్రములతో
చుట్టి అతనిని
గుహలోఉన్న
సమాధిలో
ఉంచారు.

మార్త యేసును కలుసుకొనుటకు వెళ్లినపుడు యేసు ఆమెతో- నీ సహోదరుడు మరలా లేచును అని చెప్పాడు.



అందుకు మార్త ఆయనతో అంత్యదినమున
పునరుత్థానమందు లేచునని యెరుగుదును
అని చెప్పింది. లాజరు తిరిగి బ్రతుకుటకు తాను
పునరుత్థాన ...



... దినము వరకు వేచియుండాలని ఆమె అనుకొంది. కాని యేసు చెప్పిన మాటల యొక్క అర్ధము వేరుగా ఉంది.





"పునరుత్థానమును
జీవమును నేనే"
అని యేసు మార్తకు
చెప్పాడు. "నాయందు
విశ్వాసముంచువాడు
చనిపోయినను
బ్రదుకును" అని
ఆయన చెప్పగా
మార్త యేసు
మాటలను
నమ్మింది.



యేసు దేవుని
కుమారుడని ఆమెకు
తెలుసు, కాని ఆయన
ఏలాగు లాజరును
బ్రదికించబోతున్నాడు?

లాజరు చనిపోయినందున అందరూ విచారముగా ఉన్నారు. అతని సోదరియైన మరియ కూడా ఏడుస్తూఉంది, ఆమె స్నేహితులు ఆమెను ఓదార్చారు.

యేసు కూడా లాజరు విషయమై దుఃఖించాడు.



వారందరితో కలిసి యేసు లాజరు సమాధి వద్దకు వెళ్ళాడు. ఒక పెద్దరాయి సమాధిమీద పెట్టబడింది.




రాయిని తీసివేయమని యేసు
చెప్పగా లాజరు సోదరియైన
మార్త యేసుతో-
ప్రభువా, ...


... అతడు చనిపోయి నాలుగు
దినములైనది గనుక
ఇప్పటికి వాసన
కొట్టునని
ఆయనతో
చెప్పింది.


వారు
సమాధిమీద
ఆ రాయిని
తొలగించినపుడు
యేసు పరలోకమందున్న
తండ్రికి ప్రార్థించాడు.


తాను
దేవుడు పంపగా
వచ్చిన వాడనని
చూపుటకు యేసు
గొప్ప అద్భుతమును
చేయబోతున్నాడు.


లాజరూ,
బయటికి రమ్మని
యేసు బిగ్గరగా
చెప్పాడు. చనిపోయిన
వానిని యేసు
బ్రదికించబోతున్నాడా అని
అక్కడున్న వారందరూ
ఆశ్చర్యపోయి
ఉండవచ్చు.



అవును,
లాజరు
సమాధినుండి
సజీవుడిగా
ప్రేత
వస్త్రములతో
బయటికి
వచ్చాడు.

అతని కట్లను విప్పి పోనిమ్మని
యేసు వారితో చెప్పాడు. ఎంత
సంతోషకరం! వారి దుఃఖము
ఆనందముగా మార్చబడింది.




యేసు తన మాటను నెరవేర్చాడు,
ఇప్పుడు లాజరు సజీవుడు. దేవుని
కుమారుడు (యేసు) మాత్రమే
చనిపోయినవాడిని
సజీవునిగా
చేయగలిగాడు.

అనేకమంది ఈ అద్భుతమును చూచి ఆయనయందు విశ్వాసముంచారు కాని కొందరు ఆయన శత్రువులైన పరిసయ్యుల యొద్దకు వెళ్లి చెప్పగా వారు చంపుటకు ఆలోచన చేశారు. దీనిని యేసు తెలుసుకొని అక్కడనుండి వెళ్లిపోయాడు.



యేసు మరియు లాజరు

ఈ కథను మనము బైబిలులో

యోహాను 11వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్ను చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16